శ్రీ చైతన్య విద్యాసంస్థలకు న్యాక్ ఏ గ్రేడ్

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ రమేశ్‌రెడ్డి

తిమ్మాపూర్, జనవరి10: ఎల్ఎండీ కాలనీలోనిశ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలకు నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్(న్యాక్) 'ఏ' గ్రేడ్ వచ్చినట్లు విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేశ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎల్ఎండీలోని కళాశాల కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. కళాశాల విద్య, ప్లేస్‌మెంట్లు, వసతులు, పలు అంశాలను పరిగణనలోకి తీసుకుని ఉన్నతమైన 'ఏ' గ్రేడ్ అవార్డు ప్రకటించిందని పేర్కొన్నారు. దీన్ని ప్రేరణగా తీసుకుని విద్యార్థులకు పెద్ద నగరాల్లోని యూనివర్సిటీస్థాయి విద్యనందిస్తామని చెప్పారు. త్వరలో ఎన్‌బీఏ గుర్తింపుతో పాటు అటానమస్ హోదా కూడా వస్తుందని వెల్లడించారు. సహకరించిన అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో డైరెక్టర్ నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'చిట్టిబాబును అరెస్ట్ చేయాలి'

శంకరపట్నం, జనవరి 10: ఓ టీవీ చానల్ డిబేట్‌లో రజకులను కించపరచిన సినీ, రాజకీయ విశ్లేషకుడు, చిట్టిబాబును వెంటనే అరెస్ట్ చేయాలని రజక సంఘం మండలాధ్యక్షుడు తాడిచర్ల తిరుపతి డిమాండ్ చేశారు. శుక్రవారం రజక సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై చిట్టిబాబు దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో రజక సంఘం నియోజకవర్గ కన్వీనర్ నాంపల్లి శంకరయ్య, నాయకులు క్రాంతికుమార్, శ్రీనివాస్, కిరణ్, ఎల్లయ్య, సంతోష్, వెంకటేశ్, సంతోష్, కనకయ్య, సమ్మయ్య, వెంకటేశం, ఐలయ్య, కుమార్, మహేశ్, రవి, సతీశ్, భిక్షపతి, అంజి పాల్గొన్నారు.

నుస్తులాపూర్‌లో క్రీడా పోటీలు

పోటీలను ప్రారంభిస్తున్న రావుల రమేశ్

తిమ్మాపూర్, జనవరి 10: నుస్తులాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ రావుల రమేశ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్లు 5రోజుల పాటు జరుగనున్నట్లు చెప్పారు. క్రీడల్లో రాణించి గ్రామానికి జిల్లా స్థాయిలో పేరు తీసుకురావాలన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేస్తామని రావుల రమేశ్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బేతి శ్రీనివాస్‌రెడ్డి, వంగాల శ్రీనివాస్‌రెడ్డి, నూనె సురేశ్ పాల్గొన్నారు.

కోర్టు ఆవరణలో ముగ్గుల పోటీలు

హుజూరాబాద్ టౌన్, జనవరి 10: పట్టణంలోని కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబురాల్లో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళా న్యాయవాదులు, మహిళా సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని, రంగవల్లులు వేశారు. హుజూరాబాద్ సబ్ జడ్జి పీబీ కిరణ్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జి పి.ఆలేఖ్య, మేజిస్ట్రేట్‌లు గెడెం స్వాతి, పద్మ సాయిశ్రీ ముఖ్య అతిథులుగా హాజరై, న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ ముగ్గుల పోటీల్లో మహిళా న్యాయవాదులను మొదటి బహుమతి వరించగా, రెండో బహుమతి రెండో అడిషనల్ కోర్టు సిబ్బంది, మూడో బహుమతి సబ్ కోర్టు సిబ్బంది గెలుచుకున్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోస్కుల శ్రీనివాస్, కార్యదర్శి మట్టెల తిరుపతి, ఉపాధ్యక్షుడు బండి రమేశ్, న్యాయవాదులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE TELANGANA STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION: AT HYDERABAD
F.A. No. 283 of 2024
Against
C.C. No. 128 of 2016

Between:
M/s Jasper Industries Private Ltd., Rep. by its authorized signatory & Anr
...Appellants/Opposite parties 2 & 3
AND
Anthoni Reddy Thumma & Anr
...Respondents/Complainant/Opposite Party No. 1

To
Anthoni Reddy Thumma, S/o. Chinnapu Reddy, Age: 51 years, Occ: Business, R/o. H.No. 11-305, Kothapally (V), Karimnagar District.

Please take notice that the Appellants herein filed F.A. No. 283 of 2024 on file of Telangana State Commission, Hyderabad against the Order Dated 29-01-2024 passed in C.C.No. 128 of 2016, on the file of Hon'ble District Consumer Disputes Redressal Commission, Karim Nagar. The matter has been posted to 29-01-2025 for your appearance.

Kindly cause appearance in F.A. No. 283 of 2024 before the Hon'ble Telangana State Consumer Disputes Redressal Commission, Hyderabad either in person or through an advocate at 10.30 A.M. on 29-01-2025, failing which the matter will be determined in your absence.

//BY ORDER//
Indus Law Firm
V.R.N. PRASHANTH, Advocate
Address: 6-3-522-535, Villa No. 7, PavaniVillas, Dwarakapuri Colony, Panjagutta, Hyderbad-500 082.
Mail: induslawfirm.advocates@gmail.com

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE
★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును.
No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

అలుగునూర్‌లోని సుభోది అప్పర్ ప్రైమరీ పాఠశాలలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు, ప్రిన్సిపాల్

అల్ఫోర్స్ విద్యాసంస్థలో భోగి మంట వెలిగించి వేడుకలు ప్రారంభిస్తున్న చైర్మన్ నరేందర్ రెడ్డి

విద్యాసంస్థల్లో సంక్రాంతి సంబురాలు

కమాన్‌చౌరస్తా/ తిమ్మాపూర్/ సైదాపూర్/ చిగురుమామిడి/ రామడుగు/ శంకరపట్నం/చొప్పదండి/హుజూరాబాద్‌టౌన్, జనవరి 10: జిల్లాలోని పలు విద్యాసంస్థల్లో శనివారం ముందస్తు సంక్రాంతి వేడుకలు అట్టహాసంగా సాగాయి. ఇందులో భాగంగా, కొత్తపల్లి అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో, నగరంలోని పారమిత విద్యాసంస్థల్లో వేడుకలు అంబరాన్నంటాయి. సప్తగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, సవరన్ స్కూల్‌లో వేడుకల్లో భాగంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కరీంనగర్ 8వ డివిజన్ అలుగునూర్‌లోని సుభోది అప్పర్ ప్రైమరీ పాఠశాలలో ఆవరణలో భోగి మంటలు, రంగవల్లులు వేశారు. విద్యార్థులు నృత్యాలతో సందడి చేశారు. తిమ్మాపూర్ మండలం రామకృష్ణకాలనీలోని వాగేశ్వరి ఇంజినీరింగ్ కళాశాల ఆవరణను విద్యార్థినులు రంగురంగుల ముగ్గులతో నింపారు. రామడుగు మండలం గోపాల్‌రావుపేట ఉన్నత పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. రామడుగు విన్నర్స్ విద్యాలయంలో విద్యార్థుల సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా పలు వేషధారణల్లో ఆకట్టుకున్నారు. శంకరపట్నం మండలం మొలంగూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి విశిష్టతను చాటే ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే, సైదాపూర్ మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో, చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఆకట్టుకున్నాయి. చొప్పదండిలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, సిద్ధార్థ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించారు. హుజూరాబాద్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు, విద్యార్థులకు పతంగుల పోటీలు నిర్వహించారు.

పారమితలో విద్యార్థులకు భోగిపండ్లు వేస్తున్న తల్లిదండ్రులు

జమ్మికుంట మార్కెట్‌కు సెలవులు

జమ్మికుంట, జనవరి 10: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు ఐదు రోజులు సెలవులు ఉంటాయని కార్యదర్శి మల్లేశం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో శనివారం వారాంతపు సెలవు, ఆదివారం సాధారణ సెలవు కాగా, సోమవారం భోగి, మంగళవారం సంక్రాంతి, బుధవారం కనుమ కావడంతో మార్కెట్ బంద్ ఉంటుందని పేర్కొన్నారు. గురువారం మార్కెట్ పునర్ ప్రారంభం అవుతుందని, రైతులు గమనించాలని కోరారు.

స్కూల్ బస్ డ్రైవర్లకు అవగాహన

రాంనగర్/తిమ్మాపూర్,జనవరి10: స్కూల్ బస్సు డ్రైవర్లు కచ్చితంగా నిబంధనలు పాటించాలని డీటీవో శ్రీకాంత్ చక్రవర్తి, ఎంవీఐ రవికుమార్ సూచించారు. కరీంనగర్‌లోని బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్ బస్సు డ్రైవర్లకు శుక్రవారం అవగాహన కల్పించారు. చిన్నపిల్లలను జాగ్రత్తగా గమ్య స్థానాలకు చేర్చాలని సూచించారు. కార్యక్రమంలో రక్షణ రోడ్ సేఫ్టీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ నీలం సంపత్, ఆర్టీఏ సిబ్బంది శ్రీనివాస్, భాస్కర్, గౌస్‌పాషా, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న న్యాయమూర్తి నీరజ

భక్తిశ్రద్ధలతో 'వైకుంఠ ఏకాదశి'

కమాన్‌చౌరస్తా/ ఇల్లందకుంట/ జమ్మికుంట/ తిమ్మాపూర్/ తిమ్మాపూర్ రూరల్/ రామడుగు/ శంకరపట్నం/ చిగురుమామిడి/ వీణవంక/ గన్నేరువరం, జనవరి 10: వైకుంఠ ఏకాదశిని జిల్లా వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకొన్నారు. నగరంతో పాటు జమ్మికుంట, తిమ్మాపూర్, శంకరపట్నం, చిగురుమామిడి, గన్నేరువరం మండలాల్లోని వైష్ణవ ఆలయాల్లో భక్తులు బారులు తీరారు. ఉత్తర ద్వారం గుండా దైవ దర్శనం చేసుకున్నారు. నగరంలోని మార్కెట్ రోడ్డు వేంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏర్పాట్లపై ఈవో కె.సుధాకర్ సిబ్బందితో కలిసి ఎప్పటికప్పుడు సమీక్షించారు. ఆలయంలో స్వామివారిని ఎస్సీ, ఎస్టీ కమ్ మూడో అడిషనల్, డిస్ట్రిక్ట్ అండ్ సెషన్ జడ్జి ఏ నీరజ, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ నాయిని సుప్రియ, పలువురు కార్పొరేటర్లు దర్శించుకున్నారు. మంకమ్మతోట వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారి, అమ్మవార్ల ఉత్సవమూర్తులతో పాటు మూలమూర్తి అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇక్కడ ఈవో నాగారపు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. భగత్‌నగర్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మేయర్ వై సునీల్ రావు దంపతులు దర్శించుకున్నారు. రాంనగర్ రమా సహిత సత్యనారాయణస్వామి ఆలయంలో జరిగిన పల్లకీ సేవలో డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణీ హరిశంకర్ పాల్గొన్నారు. ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. రామడుగు మండలం వెలిచాల శ్రీ లక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు చేయగా, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు వీర్ల వెంకటేశ్వరరావు కవిత దంపతులతో పాటు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ వీర్ల ప్రభాకర్‌రావు సరోజిని దంపతులు, గ్రామ ప్రజలు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీలోని శ్రీ వేంకటేశ్వర ఆలయంలో ఆలయ చైర్మన్ మారం జగదీశ్వర్, మాజీ ఎంపీపీ కేతిరెడ్డి వనితాదేవేందర్‌రెడ్డి, ప్రముఖులు ప్రత్యేక పూజలు చేశారు.

మార్కెట్ రోడ్డు వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం క్యూలో భక్తులు

రక్తదానాలు.. కేక్ కటింగులు

- ఘనంగా వీర్ల జన్మదిన వేడుకలు

వెలిచాలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో దాతకు పండ్ల రసాన్ని అందిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వీర్ల వెంకటేశ్వరరావు

రామడుగు, జనవరి10 : రామడుగు సింగిల్‌విండో చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు వీర్ల వెంకటేశ్వరరావు జన్మదినోత్సవం పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్, యువజన నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. వెలిచాలలోని తెలంగాణ తల్లి విగ్రహ కూడలిలో యువజన నాయకుల సమక్షంలో వీర్ల వెంకటేశ్వరరావు కేక్ కట్ చేయగా, యువకులు స్వీట్లు పంపిణీ చేశారు. వెలిచాలలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా, తమ అభిమాన నాయకుడి కోసం సుమారు ఇరవై మంది యువకులు రక్తదానం చేశారు. జిల్లా కేంద్రంలో హార్ట్ సోల్ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని అనాథాశ్రమంలో బీఆర్ఎస్ నాయకుడు బండారి చరణ్ నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్ వీర్ల రవీందర్‌రావు, రైతుబంధు మాజీ జిల్లా సభ్యుడు వీర్ల సంజీవరావు, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు చిమ్మల్ల మహేశ్, వీర్ల కుందన్‌రావు, పెరుమండ్ల శ్రీనివాస్, ఆరపెల్లి ప్రశాంత్, వంగ వెంకటరమణ, పీసరి అనిల్, దావు సుధాకర్, పూదరి సురేశ్, రొడ్డ మహేశ్, పోశెట్టి, బూత్కూరి సురేశ్, బోయినపల్లి శ్రీను, నార్ల శ్రీకాంత్, రాకేశ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి ఆక్రమణపై 'లోకాయుక్త'లో ఫిర్యాదు

జమ్మికుంట, జనవరి 10: మున్సిపల్ పరిధిలోని ధర్మారం శివారులోగల ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 92,94,100లలో నక్షా ప్రకారం రోడ్డు ఉందని, సదరు ప్రభుత్వ భూమి రోడ్డును కొంతమంది ఆక్రమించుకున్నారంటూ.. ధర్మారానికి చెందిన మంథని ప్రశాంత్ శుక్రవారం హైదరాబాద్‌లోని లోకాయుక్త జడ్జికి ఫిర్యాదు చేశారు. అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడంలో జాప్యం జరుగుతున్నదని, ప్రభుత్వ భూమిని కాపాడుతూ.. ప్రజల సౌకర్యం కోసం నక్షా ప్రకారం ఉన్న రోడ్డును ఏర్పాటు చేయించాలని అందులో విజ్ఞప్తి చేశారు.

లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై సమీక్ష

విద్యానగర్, జనవరి 10 : జిల్లా అడ్వయిజర్ కమిటీ సమావేశం శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటరమణ అధ్యక్షతన కరీంనగర్‌లోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో నిర్వహించారు. లింగ నిర్ధారణ నిషేధ చట్టం అమలు తీరును సమీక్షించారు. స్కానింగ్ సెంటర్లు గర్భంలోని పిండం, ఆడ, మగ, శిశువు అని గర్భిణికి లేదా ఆమె కుటుంబ సభ్యులకు తెలియజేయడం చట్ట రీత్యా నేరమన్నారు. ఎవరైనా ఈ చర్యకు పాల్పడుతున్నా, వారి సమాచారాన్ని నేరుగా తనకు తెలపాలన్నారు. సమావేశంలో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ ఎనమల్ల నరేశ్, దీప, మస్రీ, రాజగోపాల్, విమల, ప్రకృతి, ఇన్‌చార్జి డెమోకైక, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా రోబోటిక్స్ శిక్షణ

చొప్పదండి, జనవరి10: కరీంనగర్ జిల్లా సైనిక్ స్కూల్ (బాయ్స్), రుక్మాపూర్, టీజీఎస్‌డబ్ల్యూ ఆర్ఎస్ గర్ల్స్, చింతకుంట పాఠశాలల్లో సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. శిక్షణలో మొత్తం 235 మంది విద్యార్థులు పాల్గొన్నారని రుక్మాపూర్ ప్రిన్సిపాల్ కాళహస్తి తెలిపారు. కార్యక్రమంలో భాగంగా, విద్యార్థులు రోబోటిక్స్ ప్రాథమిక సూత్రాలను నేర్చుకున్నారని, వారికి సర్టిఫికెట్లు, ప్రతి పాఠశాలకు రోబోటిక్స్ కిట్స్ పంపిణీ చేశామని తెలిపారు. శిక్షణ తర్వాత విద్యార్థులు ఏడాది పొడవునా ఇన్నోవేషన్ చాలెంజ్‌లలో పాల్గొంటారని, స్థానిక, వార్షిక రోబోటిక్స్ ప్రదర్శనల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకుంటారని పేర్కొన్నారు. సోహం అకాడమీ ప్రతినిధులు మాట్లాడుతూ, రోబోటిక్స్ విద్య ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించి, వారి సమస్య పరిష్కార సామర్థ్యాలను మెరుగుపరచడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

కొత్తపల్లి, జనవరి 10: సికింద్రాబాద్‌లోని భవాన్స్ అకాడమీలో ఈనెల 11 నుంచి 13 వరకు జరిగే అండర్-19 రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ట్రినిటి కళాశాలకు చెందిన విద్యార్థిని వీ స్థిగ్న ఎంపికైంది. ఈ సందర్భంగా స్థిగ్నను ట్రినిటి కళాశాల వ్యవస్థాపకుడు దాసరి మనోహర్‌రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి అభినందించారు.

నూతన కార్యవర్గం

కొత్తపల్లి, జనవరి 10: నగరంలోని టీఎన్జీవోల సంఘ భవనంలో టీఎన్జీవోల సంఘం కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ నూతన కార్యవర్గ ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ప్రతి డైరెక్టర్ పోస్ట్‌కు సింగిల్ నామినేషన్ రావడంతో 9 మంది డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. అలాగే హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షుడిగా దారం శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శిగా సంగేం లక్ష్మణరావు, డైరెక్టర్లుగా ప్రభాకర్‌రెడ్డి, కిరణ్ కుమార్‌రెడ్డి, రాజేశ్ భరద్వాజ్, గంగయ్య, ఇరుమల్ల శారద, రాజేశ్వరి, జలాలొద్దీన్ అక్బర్ ఎన్నికైనట్టు అధికారులు ప్రకటించారు.

కరీంనగర్‌ను ఆదర్శ రైల్వే స్టేషన్‌గా తీర్చిదిద్దుతాం

- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న సంజయ్

ముకరంపుర, జనవరి 10: కరీంనగర్ రైల్వే స్టేషన్‌ను అన్ని ఆధునిక హంగులతో మార్చిలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. అమృత్ భారత్ స్కీం కింద కరీంనగర్ రైల్వే స్టేషన్‌లో చేపడుతున్న ఆధునీకరణ పనులను శుక్రవారం పరిశీలించారు. తీగలగుట్టపల్లి ఆర్వోబీ పిల్లర్ల వద్ద చేపట్టే పనులకు భూమి పూజ చేశారు. నూతనంగా నిర్మిస్తున్న ప్లాట్‌ఫాంలు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, లిఫ్ట్‌లు, ఇతర పనుల పురోగతి గురించి రైల్వే అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తీగలగుట్టపల్లె వద్ద ఆర్వోబీ నిర్మాణానికి కేంద్రం రూ.20కోట్లు విడుదల చేసినా, రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.80కోట్లు విడుదల చేయకపోవడం వల్ల పనులు ఆగిపోగా కేంద్ర ప్రభుత్వం సేతుబంధు పథకం కింద 100శాతం నిధులు రూ.154కోట్ల నిధులు విడుదల చేసిందని చెప్పారు. ప్రజలకు, ట్రాఫిక్‌కు ఏ ఇబ్బంది లేకుండా ఒక వైపు ఆర్వోబీ నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు. మరో ఆరు నెలల్లో రెండో వైపు ఆర్వోబీ కూడా పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, ఆర్డీవో మహేశ్‌కుమార్, కార్పొరేటర్లు కొలగాని శ్రీనివాస్, చొప్పరి జయశ్రీ, నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, డాక్టర్ పుల్లెల పవన్, వంగల పవన్ పాల్గొన్నారు.

స్వదేశీ మేళా బ్రోచర్ ఆవిష్కరణ

విద్యానగర్, జనవరి 10: స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో వచ్చే నెల 11 నుంచి 16 వరకు కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించే 'స్వదేశీ మేళా' బ్రోచర్‌ను ఎంపీ కార్యాలయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆవిష్కరించారు. దాదాపు 2 లక్షల మంది నిర్వహించే స్వదేశీ మేళాను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

మాట్లాడుతున్న సిటీ సర్జన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్

75 ఏళ్ల వృద్ధుడికి విజయవంతంగా గుండె సర్జరీ

- మెడికవర్ సిటీ సర్జన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్

విద్యానగర్, జనవరి 10 : వృద్ధాప్యంలో గుండె సమస్యలు వస్తే భయపడాల్సిన పని లేదని, వయసుతో సంబంధం లేకుండా గుండె శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నామని కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ సిటీ సర్జన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. శుక్రవారం హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఓపెన్ హార్ట్ సర్జరీకి సంబంధించిన వివరాలు వెల్లడించారు. బెజ్జంకి మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన 75 ఏళ్ల ఎల్లయ్య ఆయాసంతో హాస్పిటల్‌కు రాగా, అతడికి గుండె పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. గుండెలో వాల్వులు చితికిపోయి రెండు వాల్వుల నుంచి రక్తం లీకేజీ అవుతున్నట్లు గుర్తించామన్నారు. వెంటనే పేషెంట్ కుటుంబ సభ్యులతో మాట్లాడి పరిస్థితిని వివరించి, ఓపెన్ హార్ట్ సర్జరీకి సిద్ధం చేసినట్లు తెలిపారు. బైపాస్ సర్జరీ విజయవంతంగా పూర్తి అయిందని, నాలుగు రోజుల్లోనే పేషెంట్‌ను డిశ్చార్జి చేసినట్లు వెల్లడించారు. వయసుతో సంబంధం లేకుండా ఏ వయసు వారికైనా ఓపెన్ హార్ట్ సర్జరీ చేసేందుకు కార్డియాక్ రెడీ హాస్పిటల్‌గా తీర్చిదిద్దడమే కాకుండా ప్రతి గుండెనూ కాపాడతామని హామీ ఇచ్చారు. విలేకరుల సమావేశంలో సిటీ అనేస్తేటిస్ట్ డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, హాస్పిటల్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రవి మల్లారెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచార సభలో మాట్లాడుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్‌రెడ్డి

విద్యకు రెండో రాజధానిగా కరీంనగర్‌ను తీర్చిదిద్దుతా

- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్‌రెడ్డి
- రామడుగు మండలంలో భారీ బైక్‌ర్యాలీ, ప్రచారసభ నిర్వహణ

రామడుగు, జనవరి 10 : విద్యకు రెండో రాజధానిగా ఉత్తర తెలంగాణకు గుండెకాయలాంటి కరీంనగర్‌ను తీర్చిదిద్దుతానని, ప్రతి పట్టభద్రుడు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను గెలిపించాలని అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్, మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా.వూట్కూరి నరేందర్‌రెడ్డి కోరారు. ప్రచారంలో భాగంగా శుక్రవారం రామడుగు మండలం షానగర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన నరేందర్‌రెడ్డి, సుమారు మూడు నాలుగు వందల మందితో బైక్‌ర్యాలీ నిర్వహించారు. షానగర్ నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ రామడుగు, చిప్పకుర్తి, రాంచంద్రాపూర్, గుండి, గోపాల్‌రావుపేట మీదుగా జగిత్యాల జిల్లా పెగడపెల్లి, గంగాధర మండలం బూర్గుపల్లి ద్వారా తిరిగి గోపాల్‌రావుపేటకు చేరుకున్నారు. స్థానిక శుభం గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన ప్రచార సభలో నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ, రానున్న రోజుల్లో నిరుపేద విద్యార్థులు, నిరుద్యోగులు పోటీ పరీక్షలకోసం చదువుకునేందుకు అన్ని మండల కేంద్రాల్లో ఈ- లైబ్రరీలను ఏర్పాటు చేసుకుందామన్నారు. విశ్రాంత ఉద్యోగులు పెండింగ్ బిల్లులు రాక పోవడంతో ఇబ్బంది పడుతున్నారని, వాటి విడుదలకు కృషి చేస్తానని పేర్కొన్నారు. తాను విద్యారంగంలో ఎలాగైతే రోల్‌మోడల్‌గా నిలిచానో, రాజకీయ రంగంలో కూడా మీ అందరికీ సేవచేస్తూ రోల్ మోడల్‌గా నిలుస్తానన్నారు. భావి తరాలు గుర్తుంచుకునేలా మార్గదర్శకంగా నిలిచేలా మన ప్రాంత ఎదుగుదలకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యువజనులు, నిరుద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర,